

## రంగలీల మైదానంలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను జయప్రదం చేయండి

- సెప్టెంబర్ 30న సద్దుల బతుకమ్మ అక్టోబర్ 2న విజయదశమి పండుగ నిర్వహణ
- ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలి
- దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు

మిగతా 6లో...

# ప్రజాజ్యోతి



## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 30-09-2025 పేజీలు : 8

# ఉత్సాహంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు



## 9 రోజుల పాటు సాగిన మహిళల సంబరాలు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి):

పోరాటాల పురటి గడ్డ... కాకతీయ అడ్డాలో బతుకమ్మ ఉత్సవాలు ఉల్లాసంగా ఉత్సాహంగా జోర్ధార్ గా ఆడుకొన్నారు. 9 రోజుల పాటు సాగిన బతుకమ్మ వేడుకలు సోమవారం జరిగిన సద్దుల బతుకమ్మ తో ముగిశాయి. తెలంగాణ ఆడపడుచులతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు స్వయంగా పాల్గొంటూ మహిళల్లో ఆనందోత్సవాలు నింపారు. రాష్ట మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి తదితర ప్రజాప్రతినిధులతో పాటు మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ప్రాంత మహిళ లోకం ఆనందోత్సవాలతో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జారుపుకొన్నారు.ప్రజాప్రతినిధులతో కలసి బతుకమ్మ ఆటలు, పాటలతో సందడి చేశారు. తెలంగాణ ప్రాంత మహిళలకు మాత్రమే సొంతమైన ఆటల్లో ఉత్సాహంగా పాల్గొని ఉత్తేజంగా పాల్గొన్నారు.ఓరుగల్లు మహిళల్లో జోష్ తో హుషారుగా చిందులేస్తూ బతుకమ్మ ఆటలో లీనమయ్యారు. కాగా కొందరు మాత్రం సోమవారం సద్దుల బతుకమ్మ ఆట ఆడుకోగా, మరి కొందరు మంగళవారం ఆడుకోవడానికి ఏర్పాట్లు చేసుకొంటున్నారు.







### పువ్వులని దేవతలుగా పూజించే

## గొప్ప పండుగ బతుకమ్మ

### ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**హన్మకొండ 29 సెప్టెంబర్ ప్రజాజ్యోతి**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం సాయంత్రం అత్యంత వైభవోపేతంగా జరిగాయి.వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తీసుకొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

మిగతా 7లో...

# యువత క్రీడాలలో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలి

### క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యము - ఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**
క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ ఆర్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి అన్నరూ. సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని సూర్యా తండాలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడల పోటీలు నిర్వహించారు. క్రీడలు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడలు నేటి నుండి 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.క్రీడల గెలుపొందిన యువకులకు బహుమతులను ప్రధానం చేస్తామని తెలిపారు. క్రీడలలో గెలుపొందిన వారికి ఫస్ట్ ప్రైజ్ 15000, సెకండ్ ప్రైస్ 10000 రూపాయలు, థర్డ్ ప్రైస్ ఏదు వేల రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతోయువకులకు భవిష్యత్తు ఉంటుంది ఆయన అన్నారు. ప్రభుత్వం స్పోర్ట్స్ కోట కింద ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిస్తుంది అన్నారు. విద్యార్థులు యువకులు సమయాన్ని వృధా చేయకుండా విద్యతో పాటు ఆటలు ,పాటలద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలి. విజేతలకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అన్ని రెడ్డి, మాజీ జడ్పీటీసి రంగు కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకన్న రాష్ట్ర ఎస్ టి సెల్ ఉప అధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయకులు పూస మధు, మధుకర్ రెడ్డి, ఎల్ల స్వామి, ఉబ్బని మధు యువకులు తండావాసులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సుభిక్షంగా ఉండాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 29,**
పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు దుర్గామాతను వేడుకున్నారు. సోమవారం మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో కోరుకొప్పుల వెంకటేశ్ ఆధ్వర్యంలో దుర్గామాత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం దుర్గామాతను దర్శించుకునికి పూజలు నిర్వహించారు. ఆయన వెంట మండలం నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**
రాయపర్తి మండలంలోని పలు గ్రామాలలో బాధిత కుటుంబాలను సోమవారం పరామర్శించిన ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి.రాయపర్తి మండలం,రాగన్న గూడెం గ్రామానికి చెందిన ఏఎంసీ వర్ధణపేట వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి సతీమణి హాస్పిటల్ చికిత్స అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా,వారినీ పరామర్శించి,ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన..పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీ రెడ్డి.అనంతరం రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు%ఉ% రాయపర్తి పట్టణ తాజా మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమ్మద్ తల్లి రోజాబీ హాస్పిటల్ చికిత్స అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా,వారినీ పరామర్శించి,ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన..ఏం ఎల్ ఏఅనంతరం రాయపర్తి మండలం,పేరుకేడు(గుంటూరు పల్లి)గ్రామానికి చెందిన మాకినేని వీరయ్య ,గత కొద్దిరోజుల క్రితం మరణించగావారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలియజేసిన. అనంతరం రాయపర్తి మండలం,ఏకే తండాకు చెందిన మూడు వినోద్ గారు,గత కొద్ది రోజుల క్రితం మరణించగా,వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసనారు.మెల్యే యశశ్విని రెడ్డి వెంట ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కామ్యా నాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# జిఎంఆర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,సెప్టెంబర్ 28.**



భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని మంజూరు నగర్ లో గల జి.ఎం.ఆర్ నందనం వెంచర్ నందు సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని అభివృద్ధి కమిటీ నాయకులు ఉదయం నుండి సాయంత్రం వరకు దగ్గర ఉండి కావాల్సిన ఏర్పాట్లు అన్నీ కూడా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.ఎం.ఆర్ అభివృద్ధి కమిటీ నాయకులు తాత కుమార్ యాదవ్, లక్ష్మణరావు, జి తిరుపతి ,రెడ్డి ఓదెలు, రాజయ్య, క్రాంతి ,మహేందర్, రమేష్ సభ్యులందరూ కూడా పాల్గొన్నారు.

# తగ్గినట్టే తగ్గి మళ్ళీ పెరుగుతున్న గోదావరి

### - 163 వ జాతీయ రహదారిని ముంచెత్తిన వరద నీరు- వరి పంటలు,మిర్చి తోటలు మునక

### - రైతన్నలకు తీరని నష్టం - పలు గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు



**వాజేడు, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పలు ప్రాజెక్టుల గేట్లను ఎత్తడంతో గోదావరి నది ఉగ్రరూపం దాలుస్తూ భారీగా వరద నీరు వస్తున్నందున (సమ్మక్క సాగర్ ప్రాజెక్టు) తుపాకులగూడెం బ్యారేజ్ గేట్లు ఎత్తి నీటిని వదలడంతో దిగువన గోదావరి ఉధృతంగా పెరిగి ఉగ్రరూపం దాలుస్తూ ప్రవహిస్తుండడంతో నీటి ప్రవాహం భారీగా పెరుగుతూ ములుగు జిల్లాలోని వాజేడు మండలం పేరూరు వద్ద సిడబ్ల్యూసి అంచనా ప్రకారం సోమవారం సాయంత్రానికి 17.2 మీటర్లకు చేరింది. తెలంగాణ,చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని టేకులగూడెం గ్రామం వద్ద 163 జాతీయ రహదారిపై రేగిమాగు వాగు లోలెవెల్ వంతెన రెండు రోజులుగా నీట మునిగే ఉంది. దీంతో అంతరాష్ట్ర రాకపోకలు స్తంభించాయి. ప్రమాద భరితంగా ఉన్నందున తెలంగాణ, చత్తీస్గడ్ రాష్ట్రాల మధ్య రోడ్డు రవాణాను నిలిపి వేసేందుకు జాతీయ రహదారిపై బారిగేట్లు ఏర్పాటుచేసి వరద నీటిలో అటువైపు ఎవరు దాటకూడదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే చంద్రుపట్ల క్రాస్ రోడ్డు నుండి పేరూరుకు వెళ్లే రహదారిలో మర్రివాగు లోలెవెల్ వంతెన, గుమ్మడిదొడ్డి నుండి వాజేడుకు వెళ్లే కొంగల వాగు లోలెవెల్ వంతెన, పూసూరు నుండి బొమ్మనపల్లి, ఏడ్జర్లపల్లి వెళ్లే రహదారిలో బొమ్మనపల్లి వాగు లోలెవెల్ వంతెనలు గోదావరి నీటిలో మునిగి ఆయా గ్రామాలలోని ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలు, కూలీలు నాటు పడవల ద్వారా ప్రయాణిస్తున్నారు. గోదావరి వరద ఉధృతి ఇలాగే కొనసాగితే నేడు మంగళవారం ఉదయం వరకు పలు రహదారులు నీట మునిగే అవకాశం ఉంది. వరి పంటలు, మిర్చి తోటలు గోదావరి వరద నీటిలో మునగడంతో రైతన్నలకు తీరం నష్టం జరగడంతో రైతులు కన్నీటి పర్యాంతం అవుతున్నారు. గోదావరి నది, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, చెరువుల వద్దకు వెళ్లవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు

# తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**పాలకుర్తి సెప్టెంబర్ 29 / ప్రజా జ్యోతి/** మండల కేంద్రంలో బతుకమ్మ పండుగ లో సోమవారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మహిళలతో ఆడి పాడి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకని,ఈ పండుగ మన సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాల సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుంద ని తెలిపారు.మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో, పూలతో బతుకమ్మలను అలంకరించి, గీతాలు పాడుతూ జరుపుకోవడం సమాజంలో ఐక్యత, స్నేహభావం గా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ పాటలతో మారుమోగిన నెక్కొండ

### అంగరంగ వైభవంగ బతుకమ్మ సంబరాలు



**నెక్కొండ, సెప్టెంబర్ 30: (ప్రజా జ్యోతి)**
ప్రకృతికి, సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మండల కేంద్రంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా ముగిసింది. తొమ్మిది రోజులపాటు జరిగిన ఈ పూల ఉత్సవాలలో ప్రతిరోజూ మహిళలు ప్రత్యేక భక్తిని చాటుకున్నారు. ముఖ్యంగా, చివరి రోజు సద్దుల బతుకమ్మ సంబరాలు కనుల పండువగా జరిగాయి. పల్లెల్లోని ఆడపడుచులందరూ కొత్త చీరలు ధరించి, రకరకాల ప్రాంతీయ పూలతో అలంకరించిన బతుకమ్మలను తీసుకుని, స్థానిక మైదానం లేదా చెరువు కట్ట వద్దకు చేరుకున్నారు. అక్కడ వారి ఆటపాటలు, కోలాటం, కేరింతలు అందరినీ ఆకట్టుకున్నాయి. బతుకమ్మ పాటలు పాడటంలో, ఆటకు లయబద్ధంగా చప్పట్లు కొట్టడంలో స్త్రీలు చూపిన ఉత్సాహం ఈ పండుగ ప్రత్యేకతను చాటింది. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరిగిన ఈ వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉందని మహిళలు తెలిపారు. చివరగా, గౌరమ్మను పూజించి, బతుకమ్మలను నిమజ్జనం చేసి, పండుగను ఆనందోత్సాహాల మధ్య ముగించారు.

# దుర్గమ్మ కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

### బి ఆర్ ఎస్ జిలా నాయకులు శ్రీనివాసరెడ్డి

**రాయపర్తి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**
దుర్గమ్మ తల్లి కరుణాకటాక్షాలు మండల ప్రజలు అందరికి అందజేయాలని ఆ తల్లిని కోరుకుంటున్నానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రాయపర్తి ,మైలారం ,సూర్య తండ,పేర్కవేడు , రాగాన్న గూడెం, తిరుమల పెల్లి గన్నారం కొండూరు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి దుర్గమ్మ నవరాత్రులలో భాగంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరికీ ప్రసరింపజేయాలని సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు అభయ ఆయు ఆరోగ్యాలు అంది చాలనీ కోరారూ. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిల్ రెడ్డి, రంగు కుమార్ గౌడ్, మధు, భక్తులు ,మహిళలు, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఐత రాజిరెడ్డి

**మల్హార్, సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి సోమవారం హైదరాబాద్ లోని మినిస్టర్ కోటర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

### రేగొండ మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణ పనులకు

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 29**
ఎన్నో ఏళ్ల నుంచి బస్టాండు కోసం ఎదురుచూస్తున్న రేగొండ ప్రజల కల ఇన్నాళ్లకు నెరవేరపోతుంది.రేగొండ మండల కేంద్రం నుండి వందల సంఖ్యలో ప్రయాణికులు నిత్యం పరకాల,హనుమకొండ వరంగల్,టేకుమట్ల,చిట్యాల,భూపాలపల్లి ములుగు జిల్లాలకు ప్రయాణించే ప్రయాణీలకు బస్టాండ్ లేక ఎండలో నిలబడుతూ,వానలో తడుస్తూ బస్సుల కోసం ఎదురుచూసే రోజులు త్వరలో ముగియనున్నాయి.రేగొండ మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.370 లక్షలతో నూతనంగా నిర్మించనున్న బస్టాండు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... రేగొండ మండల కేంద్రంలో నియోజకవర్గ ప్రజల రవాణా సౌకర్యార్థం నూతన బస్టాండ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.రేగొండ మండల కేంద్రం పరకాల, భూపాలపల్లి, ములుగు, చిట్యాల, టేకుమట్ల పట్టణాలకు కేంద్ర బిందువుగా ఉందన్నారు.రేగొండ నుండి వివిధ ప్రాంతాలకు నిత్యం ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారన్నారు. అదేవిధంగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అరగంటలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు.ఇప్పటివరకు రూ.186 కోట్ల జీరో టికెట్లు జారీ చేయగా, ఆర్థిక శాఖ ఆర్టీసీకి రూ.6,210 కోట్లు చెల్లించిందన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఆర్ చైర్మన్ రాష్ట్ర నాయకులు నాయనేని సంపత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్ మేకల బిక్షపతి గంగుల రమణారెడ్డి,మాజీ ఎంపిటిసి సుమలత బిక్షపతి పట్టెం శంకర్ రేగొండ మండల మహిళా మండలి అధ్యక్షురాలు బూర్గుల ప్రమోద రాణి ,కాంగ్రెస్ పార్టీ రేగొండ టౌన్ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి లింగాల గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల మల్లయ్య బుగులోని జాతర మాజీ చైర్మన్ రెంటాల వెంకటస్వామి తిరుమలగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్ రూపురెడ్డి పల్లె మాజీ సర్పంచ్ బండారి కవిత దేవేందర్ జగ్గయ్యపేట సర్పంచ్ పాత పెల్లి సంతోష్ మండల సీనియర్ నాయకుడు మటికే సంతోష్ ఉమ్మడి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పొనుగోటి వీర బ్రహ్మం గోరి కొత్తపల్లి మాజీ సర్పంచ్ సూదనబోయిన ఓం ప్రకాష్ , సత్తన్న యువసేన అధ్యక్షులు మోట్టే కిరణ్ పటేల్,సత్తన్న యువసేన నాయకులు సామల సురేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోయిల క్రాంతి,మైసూర్ బేకరి నిర్వాహకులు మునుస్వామి, ఉమేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలి

### - రేగొండలో మైసూరు బేకరీ ప్రారంభోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..





**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 29**
యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు.రేగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన మునుస్వామి కి చెందిన మైసూరు బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా బలపడాలని ఎమ్మెల్యే సూచించారు.యువత స్థానికంగా వ్యాపార కేంద్రాలను ఆరంభించి ప్రజాసేవ చేస్తూ,ఉపాధి పొందాలని సూచించారు. యువత స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.తాము ఉపాధి పొందడంతో పాటు మరో పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలను పొందాలన్నారు. భూపాలపల్లి, పరకాల పట్టణాలతో పాటు చుట్టుపక్కల ఉన్న కొత్తపల్లిగోరి, చిట్యాల, టేకుమట్ల మండల కేంద్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న రేగొండ మండల కేంద్రం శరవేగంగా అన్ని వ్యాపారాలకు అనువుగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఆర్ చైర్మన్ రాష్ట్ర నాయకులు నాయనేని సంపత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్ మేకల బిక్షపతి గంగుల రమణారెడ్డి,మాజీ ఎంపిటిసి సుమలత బిక్షపతి పట్టెం శంకర్ రేగొండ మండల మహిళా మండలి అధ్యక్షురాలు బూర్గుల ప్రమోద రాణి ,కాంగ్రెస్ పార్టీ రేగొండ టౌన్ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి లింగాల గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల మల్లయ్య బుగులోని జాతర మాజీ చైర్మన్ రెంటాల వెంకటస్వామి తిరుమలగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్ రూపురెడ్డి పల్లె మాజీ సర్పంచ్ బండారి కవిత దేవేందర్ జగ్గయ్యపేట సర్పంచ్ పాత పెల్లి సంతోష్ మండల సీనియర్ నాయకుడు మటికే సంతోష్ ఉమ్మడి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పొనుగోటి వీర బ్రహ్మం గోరి కొత్తపల్లి మాజీ సర్పంచ్ సూదనబోయిన ఓం ప్రకాష్ , సత్తన్న యువసేన అధ్యక్షులు మోట్టే కిరణ్ పటేల్, సత్తన్న యువసేన నాయకులు సామల సురేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోయిల క్రాంతి, మైసూర్ బేకరీ నిర్వాహకులు ఉమేష్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల దిశగా రాజకీయ పార్టీల కసరత్తు

**- రిజర్వేషన్లతో ఆశలు, నిరాశలు - పండుగ హెూరుతో ఎన్నికల రంగం మరింత వేడి**

**- ప్రజల తీర్పు ఎవరికి అనుకూలం? - అమల్లోకి ఎన్నికల కోడ్...**

**వాజేడు, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ను ఎస్ఇసి విడుదల చేసింది. అక్టోబర్ 9 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. మొదటగా అక్టోబర్ 23, 27న రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, తర్వాత అక్టోబర్ 30, నవంబర్ 4, 8న మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు చేయడంతో మండల రాజకీయ వాతావరణం వేడెక్కింది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలనుకున్న కొంతమంది ఆశావహులకు రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో నిరాశ కలిగింది. అదే సమయంలో రిజర్వేషన్ లబ్ధి పొందిన వారు మాత్రం బరిలో నిలవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మండలంలో జడ్పీటీసీ స్థానం బీసీ జనరల్ కు రాగా ఎంపీపీ స్థానం ఎస్టీ జనరల్ కు కేటాయించడంతో పాటు ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లకు రిజర్వేషన్ల ప్రకారం కేటాయించడంతో ప్రజలు ఎవరెవరు పోటీలో నిలబడతారో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికలతో స్థానికంగా ఎవరికి పట్టం కడతారో ఆసక్తి రేపుతోంది.

**అమల్లోకి ఎన్నికల కోడ్..**

పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9 నుంచి ప్రారంభమవుతుంది. మ్నొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది.ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి.

# సుమన్ తల్వార్ చేతుల మీదుగా సిస్టుడాన్ అందుకున్న తూముల పరమేష్




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేటకు చెందిన కరాటే అకాడమీ ఫౌండర్ తూముల పరమేష్ సిక్స్త్ డాన్ సాధించారు. ఇటీవల జనగామ జిల్లా పాలకుర్తిలో జరిగిన గురు షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ క్యాంపులో అత్యంత ప్రతిభ కనబరిచి వరల్డ్ ఫానకోషి షోటో కాన్ కరాటే ఆర్గనైజేషన్ వారి బ్లాక్ బెల్ట్ సిక్స్త్ డాన్ సాధించాడు. పరమేష్ గత 30 సంవత్సరాలుగా కరాటే కోచింగ్ ఇస్తూ ఎంతో మంది క్రీడాకారులను అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలు సాధించారు. ఈ కరాటే బ్లాక్ బెల్ట్ పరీక్షలు షోటో ఖాన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఊరుగొండ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖ సినీ నటులు కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా శిస్తుడాన్ సర్టిఫికెట్ ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియా చీఫ్ హసన్ మహమ్మద్ ఇస్మాయిల్, షీ టీమ్స్ అధినేత రుద్రమదేవి, సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ లక్ష్మి, ఖమ్మం కరీంనగర్ జిల్లాల సీనియర్ కరాటే మాస్టర్లు గపూర్, ఖాసీం, బాపురావు, రాజకుమార్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ కరాటే కోచ్ పాయం సురేష్, బైరి మహేందర్, గణపాక రవి, బైరి ప్రవీణ్ లతోపాటు 50 మంది సీనియర్ కరాటే మాస్టర్లు, 300 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. పరమేష్ కు అవార్డు రావడం పట్ల 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్ ఇతర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# చిరంజీవిపై బాలకృష్ణ వ్యాఖ్యలు దురదృష్టకరం

**- బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి :బొక్క నిరంజన్**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):** ప్రముఖ సీనియర్ నటుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ వేదికపై నటుడు చిరంజీవిని అవమానకరమైన రీతిలో మాట్లాడి వ్యంగకరమైన అసభ్య పదజాలంతో చిరంజీవిని ఉద్దేశించి మాట్లాడిన నందమూరి బాలకృష్ణ వెంటనే బహిరంగంగా చిరంజీవి గారికి క్షమాపణ చెప్పాలని చిరంజీవి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు రామ్ చరణ్ యువశక్తి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొక్క నిరంజన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఒక గౌరవప్రదమైన స్థానంలో ఉండి వ్యంగంగా మాట్లాడడం భావ్యం కాదని అన్నారు. గతంలోనూ బాలకృష్ణ మెగా కుటుంబాన్ని కించపరిచేలా అనేకసార్లు అవమానకరంగా మాట్లాడారని గుర్తు చేసినారు. వివాదాలకు దూరంగా ఉండే చిరంజీవి ఎప్పుడు స్పందించలేదని అభిమానులుగా తామే ఆయన మనసెరిగి సంయమనం పాటించామని బొక్క నిరంజన్ అన్నారు. బాలకృష్ణ కుటుంబం తీవ్ర వేధింపులకు గురైనప్పుడు మెగా కుటుంబం అండగా ఉండి ఆయన కుటుంబాన్ని అధికారంలోకి రావడానికి కారణమైన మెగా కుటుంబాన్ని అనడం ఎంతవరకు భావ్యం. ఒకవేళ అదే మెగా కుటుంబం మీ కుటుంబానికి రాజకీయపరంగా అండగా ఉండకపోతే ఈరోజు మీ స్థానం ఏమిటి, ఎంత దారుణంగా ఉండేవారు మీరు ఆలోచించారా అని అన్నారు. ఇవన్నీ మర్చిపోయి చిరంజీవి ని ఉద్దేశించి మాట్లాడడం అభిమానులుగా మేము ఖండిస్తున్నాం. చిరంజీవి అభిమానులతో సామాజిక కార్యక్రమాలు మరియు ఎన్నో బ్లడ్ డొనేషన్ క్యాంపులు చేస్తున్నప్పుడు ఆయనను మాట్లాడడం ఆయన ఊరుకుంటాడేమో కానీ అభిమానులుగా మేము మాత్రం తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. మీరు గనుక బహిరంగంగా చిరంజీవి కి క్షమాపణ చెప్పనీ యెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా దిలీప్

**పాలకుర్తి సెప్టెంబర్29/ ప్రజా జ్యోతి**



మండల కేంద్రంలోని సుధా హై స్కూల్ ఉపాధ్యాయులు పొలాస దిలీప్ కుమార్ సోమవారం తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చందర్లాల్ నాయక్ చౌహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా పలాస దిలీప్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని చౌహన్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ దిలీప్ కుమార్ జిల్లా లోని ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే ందుకు కృషి చేయాలని తెలిపారు. టి ఏపీ టి ఏ నియమ నిబంధనలను పాటిస్తూ కమిటీని బలోపేతం చేసి ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, సుధా హై స్కూల్ ప్రిన్సిపాల్ రాపాక విజయ్, డైరెక్టర్ నీలిమ, మారోజు భాస్కర్ సతీష్ శరత్ సురేష్ నరేష్ హుస్సేన్ విజయ్ క్రాంతి విజయ మౌనిక రజిని అనిత చైతన్య మమతా రేణుక నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ పై హైకోర్టులో వేసిన పిటీషన్ ఉపసంహరించుకోవాలి

**రాష్ట్ర మోపు దెబ్బ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు**

**పాలకుర్తి సెప్టెంబర్ 29/ ప్రజా జ్యోతి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల బీసీ రిజర్వేషన్ 42 శాతం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని , ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో బట్టెం గిరి మాధవరెడ్డి వేసిన పిటీషన్ ను ఉపసంహరిం చుకోవాలని సోమవారం మాధవ రెడ్డితో ఫోన్ లో మాట్లాడినట్లు తెలంగాణ రాష్ట్ర మోకు దెబ్బ అధికార ప్రతినిధి కమ్మగాని వెంకటేశ్వర్లు తెలిపారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను గుర్తించారని తెలిపారు. మాధవరెడ్డి హైకోర్టులో వేసిన పిటీషన్ ను వాపస్ తీసుకోకపోతే బీసీల ఐక్యతతో ధర్నాలు ఉద్యమం చేపడతామని మాధవ రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలను గుర్తించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ బిసి వర్గాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# రేగొండ మండల కేంద్రంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 29**



పూలను దైవంగా భావిస్తూ ప్రకృతిని కాపాడుతూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గొప్ప పండుగ సద్దుల బతుకమ్మ వేడుకలు ముగింపు దశకు చేరుకున్నాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పాటిస్తూ ప్రతి ఇంట్లో జరుపుకునే గొప్ప పండుగ సద్దుల బతుకమ్మ, భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని రేగొండ,రావులపల్లి గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి సెంటర్లలో మహిళామణులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంగిలి పూలతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు తీరొక్క పువ్వులతో గౌరమ్మను పూజిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి ఇంటిలో జరుపుకునే పండుగను తెలంగాణ సాంప్రదాయ జానపద పాటలతో సోదరీమణులు నృత్యాలు చేస్తూ గౌరమ్మను కొలుస్తూ తమ భక్తిని చాటుకున్నారు.రేగొండ మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ ఆటస్థలాలను రేగొండ ఎస్సైలు రాజేష్,సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి లు పరిశీలించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా పోలీస్ పహారా నడుమ సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.

# ఎన్ఎస్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):**
స్నేహబంధం ఎంతో విలువైనదని, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు వివిధ స్థాయిలో స్థిరపడినప్పటికీ తమ స్నేహ బంధాన్ని కొనసాగించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ గుర్రం శ్రీనివాస్ అన్నారు. మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న ఏర్పడిన జాతీయ సేవా పథకం వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల సెమినార్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ కే.డీ.సీ అధ్యాపకుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎన్ఎస్ఎస్ అధికారి కె. సత్యనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ తాను మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు పొందాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా గుర్తింపు తెచ్చుకొని, సినీ ,టీవీ ప్రభుత్వ రంగంలో పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. ప్రత్యేక అతిథిగా జబర్దస్త్ రాజమౌళి: ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన జబర్దస్త్ ఫేం. డాక్టర్. రాజమౌళి మాట్లాడుతూ తాను మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివేటప్పుడు ఎన్.ఎస్.ఎస్ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం వచ్చిందని తానీ స్థాయికి చేరుకోవడానికి ఎన్.ఎస్.ఎస్ వేదిక దోహద పడిందన్నారు. రాజమౌళి తనదైన శైలిలో పేరడీ పాటలతో అలరింపజేశారు. ఇంకా, ఈ కార్యక్రమంలో కె.డి.సి,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సీతారాం శ్రీనివాస్ ప్రముఖ గాయకులు మానుకోట ప్రసాద్, మావూరి మల్లేష్ ,బండ వెంకన్న ,డిజిటల్ మీడియా ఐ డ్రీమ్ కోఆర్డినేటర్ .ప్రవీణ్,రమ,సంధ్య ,స్వప్న,శారద, ఝాన్సీ, దీప్తి, ఐలేష్ ,భరత్ ,కళా రమేష్, ఉదయ భాస్కర్, మల్లికార్జున్, వెంకటరమణ, మోహన్ రావు, రవి తదితరులు తమ సహచర ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో అనుభవాలను పంచుకున్నారు. ఎన్ఎస్ఎస్ తమకు మధురానుభూతిని పంచిందన్నారు.

# అక్కరాజుపల్లిలో బతుకమ్మ మహోత్సవం

## పూల పూజతో ఊరంతా హర్షోత్సాహం

**తరిగొప్పుల సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి :**
అక్కరాజుపల్లి గ్రామంలో తెలంగాణకు ప్రత్యేకమైన సంప్రదాయం అయిన బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏడాదీలా ఈసారి కూడా ఆడబిడ్డలు సద్దుల వద్ద పూలతో బతుకమ్మను తయారు చేసి అమ్మవారిని ఆరాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూల పూజ, సీరుతం వంటి సాంప్రదాయ కార్యక్రమాలు గ్రామానికి సాంస్కృతిక ఐక్యతను అందించగా, కుటుంబాల మధ్య ప్రేమ, సమాజంలో పరస్పర అనురాగాన్ని ప్రతిబింబించాయి. ఈ వేడుకలో యువతులు, వృద్ధులు, పిల్లలు కలిసి పాటలు పాడుతూ, త్రుమ్మలతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా యూనిక్ యూత్ ఆధ్వర్యంలో పెద్ద బతుకమ్మ పోటీలు నిర్వహించగా, మొదటి బహుమతిని పాకనాటి రాజవ్వ, రెండవ బహుమతిని బుస్సా సులోచన గెలుచుకున్నారు. పండుగ విజయవంతం కావడానికి రెయిన్బో యూత్ మరియు యూనిక్ యూత్ గ్రామ యువకులు



తమ సహాయ సహకారాలను అందించి విశేషంగా తోడ్పాటును అందించింది.మాజీ వార్డ్ సభ్యులు అంకం, నవ్య, లావణ్య, అరుణ, జెనమ్మ ముఖ్యంగా పాల్గొని కార్యక్రమాన్ని మరింత వైభవంగా మార్చారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై ఈ సాంప్రదాయాన్ని ఘనంగా జరుపుకున్నారు

# వల్బాపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహణ

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా, సాంప్రదాయ సంస్కృతికి ప్రతిరూపంగా సద్దుల బతుకమ్మ పండుగను ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు తెల్లవారు జామునే వివిధ రకాల పూలను సేకరించి, సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను అలంకరించారు. మధ్యాహ్నం నుంచి గ్రామ వీధులు బతుకమ్మ పాటలతో, పూల వాసనలతో సందడిగా మారాయి.రంగురంగుల చీరలు, సంప్రదాయ ఆభరణాలతో అందంగా ముస్తాబైన మహిళలు గుంపులుగా చేరి, బతుకమ్మ చుట్టూ వలయం వేసి ఆడిపాడుతూ పండుగను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. పెద్దలు, యువత, చిన్నారులు కలిసి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయారు.ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామ పెద్దలు, బతుకమ్మ పండుగ





ఆడబిడ్డల సాంప్రదాయాల ప్రతిబింబమని, సామాజిక ఐక్యతకు సంకేతమని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకల్లో యువతీ యువకులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ఆనందకరమని అన్నారు.గ్రామ ప్రజందరి ఆధ్వర్యంలో ఈ వేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలకు బహుమతులు పంపిణీ చేయడంతో పాటు, బతుకమ్మ పాటల్లో మెప్పించిన గుంపులకు ప్రత్యేక సత్కారాలు జరిపారు.సాయంత్రం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, సంప్రదాయం ప్రకారం గ్రామ చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. పూలతో నిండిన చెరువులో బతుకమ్మలు నిమజ్జనం కావడంతో అందరూ ఒకే స్వరంతో బతుకమ్మ పాటలు పాడుతూ వాతావరణాన్ని మరింత భక్తి%-%ఆనంద మయంగా మార్చారు.వల్బాపూర్ గ్రామ సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనడం ద్వారా సామూహికత, ఆనందం, సాంప్రదాయం సమ్మిళితమై గ్రామం పండుగ వాతావరణంలో కళకళలాడింది.

# పోయిరావమ్మా పోయిరావమ్మా గౌరమ్మ మళ్ళీ ఎప్పుడు వస్తావు గౌరమ్మ



టేకుమట్ల సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి న్యూస్
మండలంలోని అన్ని గ్రామాలలో ఆలయాలలో, భూలక్ష్మి,మహాలక్ష్మి దగ్గర ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ప్రపంచంలోనే దేవుళ్లను,పూలతో పూజిస్తారు.కానీ పూలను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ఆడబిడ్డలది, ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను తొమ్మిది రోజులు ఆడుకుంటారు.ఎంగిలి కానీ పువ్వు తంగేడు పువ్వు అలాగే తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధల తో ఆరాధిస్తారు. ఆనందోత్సవాల మధ్య మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ఆడుకునే గొప్ప పండుగ బతుకమ్మ రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కష్టాలను తొలగించాలని గౌరమ్మను వేడుకొని ఆడపడుచులు వదిన మరదలు ఒకరికొకరు ఉక్క గులాలు చల్లుకొని సత్తు పిండిని ఒకరికొకరు పంచుకొని ఆనందంతో విరాజిల్లుతూ బతుకమ్మ బతకమ్మ మళ్ళీ ఎప్పుడు వస్తావు బతుకమ్మ అంటూ గంగమ్మను ఒడిలోకి సాగనంపారు ఈ కార్యక్రమానికి టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ పోలీస్ సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి

రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 29



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలంలోని గడిపల్లి,రావులపల్లి మరియు రేగొండ మండల కేంద్రంలో ఘనంగా జరిగిన బతుకమ్మ వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి,పూలతో అలంకరించిన బతుకమ్మను నదిలో నిమజ్జనం చేసి ఆనందాన్ని పంచుకున్నారు.నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా, మహిళల ఐక్యతకు చిహ్నంగా, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే ఉత్సవమని పేర్కొన్నారు. పల్లెలో జరుగుతున్న సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.అలాగే, గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని, స్థానిక అభివృద్ధి కార్యక్రమాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళలు,యువతులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా ఎనిమిదవ రోజు దుర్గా మాతకు పూజలు

## సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్29**



గణపురంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఎనిమిదవ రోజు ఘనంగా జరిగాయి. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా 8 వ రోజు సోమ వారం దుర్గా మాతకు ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ రకాల ప్రసాదాలను అమ్మవారికి సమర్పించారు అనంతరం దుర్గామాత సరస్వతీ దేవి అవతార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అర్చకులు వినయ్ అందజేశారు.

# రంగలీల మైదానంలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను జయప్రదం చేయండి

- సెప్టెంబర్ 30న సద్దుల బతుకమ్మ అక్టోబర్ 2న విజయదశమి పండుగ నిర్వహణ
- ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలి
- దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఉర్సు గుట్ట శ్రీ రంగ లీలా మైదానంలో జరుగు సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం కరీమాబాదులోని ఆదర్శ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దసరా ఉత్సవాల కార్యక్రమం వివరాలను అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు వెల్లడించారు. సెప్టెంబర్ 30 మంగళవారం రోజున సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 02 గురువారం రోజున విజయదశమి దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గత 100 సంవత్సరాల నుండి అత్యంత వైభవోపేతంగా రంగలీల మైదానంలో సాంప్రదాయ పద్ధతిలో మైసూర్ తర్వాత మన వరంగల్ లో 66ఫీట్ల ఎత్తులో రావణ ప్రతిమ నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా ఇతర రాష్ట్రాల నుంచి బాణాసంచా తెప్పించి నిపుణులచే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గురువారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు రామస్వామి గుడి నుండి శ్రీ సీతారామ లక్ష్మణుల విగ్రహాలను ఊరేగింపుగా మేళతాళాలతో తీసుకువచ్చి ఉర్సు గుట్ట వద్ద ప్రతిష్టించి, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజలను రంజింపజేసే ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కుర్చీలు, త్రాగునీరు భారీ కేడ్లు, లైటింగ్, సౌండ్స్, పోలీస్ బందోబస్తు ఇతర అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పోలీసులు సూచించిన విధంగా పార్కింగ్ ప్రదేశాలలో తమ వాహనాలు నిలిపి కాలినడకన ద్వారా గుట్ట వద్దకు చేరుకోవాలని కోరారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మేయర్ సుధారాణి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, లోక్ సభ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, జిల్లా కలెక్టర్ సత్య శారద, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పయి, అడిషనల్ కలెక్టర్, డిసిపి, కూడా చైర్మన్, ఏసీపీ, స్థానిక కార్పొరేటర్లు ఇతర ప్రజాప్రతినిధులు విచ్చేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలంతా ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. సమావేశంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న గౌడ్, సహాయ కోశాధికారి శివమూర్తి, ఉత్సవ కన్వీనర్ నరేందర్, ట్రస్టీ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, రంజిత్ గౌడ్, శ్రీనివాసులు, అనిల్ కుమార్, సందీప్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, అఖిల్ గౌడ్, ఇతర కార్యనిర్వాహణ కార్యదర్శిలు, కార్యదర్శులు, ఆర్గనైజర్స్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు కాంగ్రెస్ అండగా ఉంటుంది

**మల్హర్, సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన విజయగిరి వెంకటి, డేగరి సమ్మయ్య, మంథెన చిన్నక్కల కుటుంబాలను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎడ్లపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరామర్శించి అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిడి సమ్మయ్య, బూత్ కమిటీ ఉపాధ్యక్షులు జనగామ లక్ష్మీరాజం, యూత్ నాయకులు మద్దెల రాజకుమార్, మంథెన సంపత్, గుర్రం అరవింద్, మంథెన సుమన్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ తొగరి శంకర్,



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంతకాని బాపు, గుర్రం సారయ్య, విజయగిరి సమ్మయ్య, హమాలి సంఘ%శ్% పెద్దలు సూరం శంకర్, పేట పోచయ్య, గుర్రం నాగేష్, దేవేందర్, మల్లేష్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి



**హన్మకొండ 29 సెప్టెంబర్ ప్రజాజ్యోతి** సోమవారం సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ చిన్న వడ్డేపల్లి బండ్ పైన ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కార్పొరేటర్ కావేటి కవిత తో కలిసి బతుకమ్మ సంబరాల్లో నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని మహిళలతో ఆడి పాడుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం మేయర్ చిన్నవడ్డేపల్లి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు నగర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ఇంచేలా పూలను పూజించి దేవతలుగా చూసుకొనే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఇలాంటి సంస్కృతి మన తెలంగాణ లోనే ఉందన్నారు. గౌరీ మాత ఆశీస్సులు ఎల్లవేళలు ఉండాలని,ఈ పండుగను ప్రజలందరూ సుఖ ,సంతోషాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని నగర ప్రజలకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మేయర్ క్యాంప్ కార్యాలయం లో గునుగు,తంగేడు, తీరొక్క పువ్వులతో భక్తిశ్రద్ధలతో భారీ బతుకమ్మను పేర్చి కార్యక్రమం లో మేయర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ కావేటి కవిత, సురేష్ జోషి, మహిళలు, బల్దియా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చాతరాజపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్న మహిళలు యువతులు చిన్నారులు**



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్29**
చాతారాజు పల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు సోమవారం సాయంత్రం మహిళలంతా బతుకమ్మలను ఒక్క చోట చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ..ఒక్కొక్క పువ్వేసి సందమామ ఒక్క జాములాయే అనుకుంటూ మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లతో,కోలలతో కోలాటాలు ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా వేడుకల్లో పాల్గొన్నారు. తొమ్మిది రోజుల ఆడపడుచుల పువ్వుల పండుగ సోమవారంతో ఘనంగా ముగిసింది.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ కు బహుమతులు



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్29**
గణపురం మండలం ధర్మారావుపేట సద్దుల బతుకమ్మ సమాబురాలలో బతుకమ్మ ఎంపికలు చేసి బహుమతులు ఇవ్వడం జరిగింది.. మొదటి బహుమతి దూలం రమ– రమేష్ రెండవ బహుమతి గంపల రజిత –రవీందర్ మూడవ బహుమతి చిన్నపాక మినా –చిరంజీవి లకు సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ బహుమతులు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు పోతుల విజేందర్ మాజీ ఉపసర్పంచ్ ఆకుల తిరుపతి గౌడ సంఘం అధ్యక్షులు నారగాని ఎల్లాస్వామి ఆకుల రవీందర్ బెతి రవీందర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఈర్ల రాజమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్**



గణపురం మండలం సీతారాంపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్ల సారయ్య భార్య ఈర్ల రాజమ్మ అనారోగ్యం తో మృతిచెందగా వారి పార్థివా దేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి ని తెలిపిన భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి వారి వెంట మాజీ సర్పంచ్ లు రామంచ భద్రయ్య, గంధం ఓదాకర్,, గ్రామశాఖ అధ్యక్షుడు వైనాల వెంకటేష్,, నాయకులు శివరాత్రి గణేష్, భూపతి కృష్ణ, లక్ష్మీనారాయణ, బొబ్బాల సాంబయ్య, కుమ్మరి రవి,మీనుగు అశోక్ మరియు తదితరులు ఉన్నారు.

# శివనగర్ శ్రీ ధనమైసమ్మ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న 35 ఇండిపెండెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి మేరుగు అశోక్**

**ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు తోట బాబన్న**

**సంప్రదాయకంగా అలకరించిన బతుకమ్మ లకు బహుమతులు అందజేత**




**వరంగల్ తూర్పు సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 34 వ డివిజన్ల పరిధి లోని శివనగర్ శ్రీ ధనమైసమ్మ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ ఆడి పాడిన 35వ డివిజన్ ఇండిపెండెంట్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి మేరుగు అశోక్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి ప్రతీకగా నిలిచిన సద్దుల బతుకమ్మ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గ మరియు 34 వ డివిజన్ ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంగిలి పూలతో ప్రారంభమై, సద్దుల బతుకమ్మతో శోభాయమానంగా ముగిసిన ఈ తొమ్మిది రోజులు ఆడపడుచుల ఆనందాల ఉత్సవమని తెలిపారు. తల్లి గౌరమ్మను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగలో భాగంగా మహిళలు ఆరాటంగా పూలను సేకరించి, వాటిని అందంగా అలంకరించి బతుకమ్మను పేర్చి, పాటలతో, నృత్యాలతో సంబరాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ధనమైసమ్మ ఆలయ కమిటీ మహిళలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, బతుకమ్మ పండుగను ప్రతి గృహంలో సంతోషంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకోగలిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. నియోజకవర్గ మహిళా సోదర సోదరీమణులకు ముందుగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ధనమైసమ్మ ఆలయ అధ్యక్షులు తోట బాబన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, గజ్జెల లింగమూర్తి, కందగట్ల భాస్కర్, యాద రవి, ఆర్ జె రాజు, బత్తుల సత్యం మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పువ్వులని దేవతలుగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

**ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**హన్మకొండ 29 సెప్టెంబర్ ప్రజాజ్యోతి**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం సాయంత్రం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తీసుకొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత వేడుకగా మహిళల ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా మహిళలను శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని, పువ్వులని దేవుళ్ళుగా పూజించే పండుగ ప్రపంచంలో ఒక బతుకమ్మ పండుగ మాత్రమే అని పేర్కొన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇస్తున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగులందరికీ వారి కుటుంబ సభ్యులకు మరియు జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని పేర్కొంటూ ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ వేడుకలతో పాటు అన్ని పండుగలను ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఘనంగా నిర్వహిస్తున్నామని అందుకు సహకరిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు మరియు ఉద్యోగులకు ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొంటూ, జిల్లాలోని ఉద్యోగులందరం జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారూ. గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకవరపు శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే పండుగ బతుకమ్మ అని పేర్కొంటూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలను జరపడం ఆనవాయితీగా వస్తున్నదని బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగినులకు వారి కుటుంబ సభ్యులకు జిల్లా అధికారులకు బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తీరొక్కపూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు కలెక్టర్ గారి చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్, జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు బైరీ సోమయ్య,డాక్టర్ ప్రవీణ్,పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్,శ్యామ్ సుందర్,మాధవ రెడ్డి, వాసం శ్రీనివాస్,రాజ్యలక్ష్మి,బోనాల మాధవి,మల్లారం అరుణ,పావని,జ్యోత్స్న,రజిత,సరస్వతి,శ్రీలత, రాజమణి, యమున,ఇందిరా ప్రియ దర్శిని,విజయ లక్ష్మీ, కత్తి రమేష్,రాము నాయక్, లక్ష్మి ప్రసాద్,రాజీవ్, అనూప్ ,ప్రణయ్,పృథ్వీ, నిఖిల్,రాజమణి,నాగరాణి పాల్గొన్నారు.



# కనకదుర్గ కాలనీ పార్కులో సద్దుల బతుకమ్మ వేడుకలు

**పాల్గొన్న ఎంపీ కడియం కావ్య మేయర్ గుండు సుధారాణి**



**హన్మకొండ 29 సెప్టెంబర్ ప్రజాజ్యోతి**
హన్మకొండ సుబేదారి కనకదుర్గ కాలనీ పార్కులో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ ఆడపడుచులు, బాలికలు సాంప్రదాయ బతుకమ్మ దుస్తులు ధరించి పూలతో అలంకరించిన బతుకమ్మలను సమర్పించి అమ్మవారిని ఆరాధించారు. ఉత్సవ ప్రాంగణం మొత్తం పూల సువాసనతో, సాంప్రదాయ గీతాలతో, ఆటపాటలతో సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ “బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఆధ్యాత్మికతకు ప్రతీక. సద్దుల బతుకమ్మ ఆరాధన ద్వారా సకల జనులకూ ఆయురారోగ్యాలు, అభివృద్ధి కలగాలని కోరుకుంటాం. ఈ పండుగ సామూహికతను, సోదరభావాన్ని పెంపొందించే గొప్ప వేదిక” అని పేర్కొన్నారు. కనకదుర్గ కాలనీ పార్కులో సద్దుల బతుకమ్మ చుట్టూ ఆడపడుచులు వలయంగా నిలబడి జానపద గీతాలు పాడుతూ ఆటలాడారు. చిన్నారులు బతుకమ్మ గీతాలను ఆలపిస్తూ వేదికను రసవత్తరంగా మార్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక కళాకారుల ప్రదర్శనలు, సంప్రదాయ ఆటలతో వేడుకలు మరింత ఉత్సాహభరితంగా కొనసాగాయి. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందంగా ఆస్వాదించారు. కార్యక్రమంలో కాలనీ మహిళా సంఘాలు, యువజన సంఘాలు చురుకుగా పాల్గొని ఏర్పాట్లలో భాగస్వాములయ్యారు.

# బతుకమ్మ పండుగ రోజున ఆడబిడ్డలకు యూరియా బస్తాలు

**చౌళ్లపల్లి గ్రామంలో వినూత్న రీతిలో బతుకమ్మ సంబరాలు**



**ఆత్మకూరు, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**
బతుకమ్మ పండుగ రోజున ఆడబిడ్డలకు యూరియా బస్తాలు ఇచ్చి వినూత్న రీతిలో సద్దుల బతుకమ్మ పండుగ ఆడుకున్నారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామంలో పండుగకు ఇంటికి వచ్చిన ఆడబిడ్డలకు యూరియా బస్తాలు ఇచ్చి రైతులు వినూత్న రీతిలో సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో మహిళా రైతులు పడుతున్న ఇబ్బందులను తెలియపరుస్తూ.. బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో రైతులు ఎంతో ఆనందంతో ఎరువు కొరత లేకుండా విత్తనాల కొరత లేకుండా ఎంతో ఆనందంతో పంటలు పండించుకున్నామంటూ వారు గోడు వెలుబుచ్చారు. కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడిన తర్వాత రైతుల కలలో ఆనందం కరువైంది కనీసం కాంగ్రెస్ గవర్నమెంట్ యూరియా అందించకుండా రైతులకు ఇబ్బందికి గురిచేస్తుందని మహిళలు వాపోయారు. బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మోర మహేందర్, ఐదో వార్డ్ మెంబర్ గుర్రం వేణు, ఉపసర్పంచ్ స్వప్న రాజ్ కుమార్, యూత్ నాయకులు మోర్ అరవిందు, మరిగితే శ్రీనివాస్, ఆధారసాని రాజకు మార్, మోర్ రాజు, గురు నాగేష్, పూజారి మనోహర్, కొక్కరకొండ రవి, కొక్కారకొండ పోశాలు, యాదవ్ కుమార్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఇరవై ఏండ్లకు ఒక్కటైన చిన్న నాటి స్నేహితులు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**
కలిసి చదివిన స్నేహితులు ఇరవై ఏండ్లకు ఒక్కటై చిన్న నాటి జ్ఞాపకాలు గురుతు చేసుకుంటూ, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. జడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు 2005 – 2006 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జి ఎస్ ఆర్ గార్డెన్ ఆత్మకూరులో నిర్వహించడం జరిగింది. 20 సంవత్సరాల తర్వాత కలిసిన సందర్భంగా అత్యంత సంతోషంగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు.సభ ఆరంభంలో ముందుగా చనిపోయిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సంతాపం ప్రకటించి సభ మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో గురువులు వారి అనుభవాలను విద్యార్థులు వారి యొక్క జ్ఞాపకాలను నెమరువేసుకోవడం జరిగింది. మా పిల్లలు చాలామంది ఉన్నత స్థానాలలో సెటిల్ అయ్యారని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు హెచ్ఎం వెంకట్రెడ్డి, బిక్షపతి, టి.రామస్వామి, జనార్ధన్ రెడ్డి రమణాచారి, శ్రీనివాస్, అశోక్, హైమావతి, లలిత కుమారి, శోభారాణి, మరియు పూర్వ విద్యార్థులు బూర వరుణ్ గౌడ్, వినయ్ కుమార్, జ్ఞానేశ్వర్, రమేష్ ,దేవేందర్, శ్యామ్, కిరణ్, రామరాజు, కంది భవాని, అనిత రాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై దర్శనమిచ్చిన స్వామివారు

**కోరుట్ల సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి**
కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం 08,వ రోజు గరుడ సేవలో కైంకర్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి పట్టణ పురవీధుల గుండా గరుడ వాహనంపై ఊరేగి, భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు, భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయ్, శ్రీమతి చిట్యాల పద్మ, అర్చకులు బిర్నంది నర్సింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**జగిత్యాల అర్బన్, సెప్టెంబర్29,ప్రజాజ్యోతి**
తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. చివరి రోజు సద్దుల బతు కమ్మ సందర్భం గా జగి త్యాల పట్టణం 4వ వార్డులో క్యాదాసు నవీన్ తాజా మాజీ కౌన్సి లర్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించగా మహిళలంతాఒక్కచోటచేరిఆడిపాడుతూ సంబరాలు చేసుకుంటు న్నారు. తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. మహిళలు ‘బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో’ అంటూ ఆడిపాడుతు న్నారు.మహిళలంతా సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆడుతు న్నారు.సందర్భంగా మహిళలు కోలలు ఆడుతూ ఆనందం వ్యక్తం చేశారు.

# పువ్వుల వనమైన పరకాల సంత

### పరకాలలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు





**పరకాల, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి):**
సోమవారం రోజున సద్దుల బతుకమ్మ వేడుకలు పరకాల పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, పశువుల సంత, కుంకుమేశ్వర ఆలయం వద్ద సంప్రదాయ ఆటపాటలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మహిళల ఉత్సాహంగా పూలు, పాటలు, పరవశించిన వాతావరణం పండగ హర్షాలతో మార్మోగిపోయాయి.బతుకమ్మ అనేది తెలంగాణ సంస్కృతిలో కీలకమైన పండుగ. మహిళల ఆత్మీయత, సంఘీభావాన్ని ప్రతిబింబించే ఈ వేడుకల్లో పూల గంధంతో పట్టణమంత కళకళలాడింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహిళలు తమ సంప్రదాయ వస్త్రధారణలో మెరిశారు.బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ఆయనతోపాటు పరకాల ఏసీపీ సతీష్ బాబు, సీఐ క్రాంతికుమార్, మున్సిపల్ కమిషనర్ సుష్మ తదితర అధికారులు ప్రజలతో మమేకమవుతూ, పండుగ సంబరాలను వారికి మరింత స్ఫూర్తిదాయకంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకున్నారు. వైభవంగా సాగిన ఈ కార్యక్రమం పరకాలలోని ప్రజలకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగించింది.









# స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

### పత్రిక సమావేశంలో విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల,సెప్టెంబర్ 29,ప్రజాజ్యోతి**
సోమవారం ఎంపీటీసీ,జడ్పిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్సీఈ) రాణికుముదిని వెల్లడించారు.ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో తొలి రెండు దశల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలు మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి లకు అక్టోబర్ 23న తొలి విడత 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు తొలి విడత అక్టోబర్ 31న రెండో విడత నవంబర్ 4న మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు.పోలింగ్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామపంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ జడ్పిటిసి ఓట్ల లెక్కింపు జరుగుతుందని కలెక్టర్



తెలిపారు. 2025 సెప్టెంబర్ 29 సోమవారం రోజు నుండి మోడ్ అఫ్ నోటిఫికేషన్ అమలులో ఉన్నందున పోస్టర్స్, వాల్ రైటింగ్స్, బ్యానర్లు తొలగింపునకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో 2025 సెప్టెంబర్ 29 సోమవారం రోజు నుండి ఎటువంటి సమావేశాలు నిర్వహించాలన్న తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.